పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

# శ్రీవారి సేవలో ఎమ్మెల్యేలు, కాకర్ల, కందుల, యార్లగడ్డ



**ఉదయగిరి పెన్ పవర్- మే 30**

తిరుమలలో వెలసియున్న కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి సేవలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, పెద్దకూరపాడు ఎమ్మెల్యే లు కలసి పాల్గొన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కడప గడపలో మే 27, 28, 29, తేదీలలో మహానాడు లక్షలాది మంది పసుపుదళం పాల్గొని విజయవంతం చేశారు. వరుణ దేవుడు, సూర్య భగవానుడు, దివ్య ఆశీస్సులు అందించి, ఒక చక్కని వాతావరణాన్ని అందించారు. అహర్లాదకరమైన పండుగ వాతావరణంలో ఆకాశమంత అభిమానంతో నింగికి ఎగసిపడే ఉత్సాహంతో, యువత నినాదాలతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అద్భుతమైన ప్రసంగంతో, విజయవంతమైంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని స్వామివారిని దర్శించుకున్నట్లు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలిపారు.

# శ్రీ వెంగమాంబ పేరంటాలు బ్రహ్మోత్సవాలపై సమీక్ష సమావేశం

## ఏర్పాట్ల సమీక్షకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే.

## కలసికట్టుగా శ్రీ వెంగమాంబ తల్లి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిద్దాం.






**ఉదయగిరి పెన్ పవర్ - మే 30**

దుత్తలూరు మండలం నర్రవాడ గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ వెంగమాంబ తల్లి పేరంటాలు బ్రహ్మోత్సవాల నిర్వహణపై రెవెన్యూ, పోలీస్, ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్, పంచాయతీరాజ్ శాఖ, అధికారులతో,ఈవో ఉషారాణి, శ్రీ వెంగమాంబ తల్లి ఆలయ చైర్మన్లు, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తో సమీక్ష సమావేశం నిర్వహించారు. శుక్రవారం ఆలయ ప్రాంగణంలో జరిగిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ హాజరయ్యారు. ఐదు శాఖల అధికారులతో, ఎమ్మెల్యే మాట్లాడారు. వారి శాఖల పనితీరు చేయవలసిన పనులను, ఈవో ద్వారా సమీక్ష నిర్వహించారు అదేవిధంగా గత సంవత్సరం బ్రహ్మోత్సవాలలో జరిగిన లోపాలను, తిరిగి జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసుకుని బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించాలని, ఎమ్మెల్యే తెలిపారు. ఆలయ పరిసర ప్రాంతాలను స్వయంగా ఎమ్మెల్యే పరిశీలించారు. ముఖ్యంగా భక్తులు టాయిలెట్స్ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గుర్తించారు. వాటిని అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. దాతల సహకారంతో ఆలయాన్ని అభివృద్ధి చేసుకోవడమే కాకుండా, అందరినీ భాగస్వామ్యం చేయాలన్నారు. బడిలో గుడిలో రాజకీయాలు వద్దని, బ్రహ్మోత్సవాలకు వాలంటీర్లను నియమించి, వారి ద్వారా భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ శ్రీ వెంగమాంబ తల్లి ఆలయ అభివృద్ధికి దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కి ఆరు కోట్ల 80 లక్షలతో ప్రతిపాదనలు పంపామని, నాలుగు కోట్ల ఐదు లక్షలు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. శ్రీ వెంగమాంబ తల్లి ఆలయం నుండి ఉదయగిరి కోట శ్రీ ఘటిక సిద్దేశ్వరం వరకు పర్యాటక కేంద్రంగా తయారు చేసేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. దాతలు సహకరించినప్పటికీ, అవసరమైన చోట్ల మాత్రమే నిర్మాణాలు జరిపే విధంగా, చర్చించి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. ఇష్టానుసారంగా నిర్మాణాలు జరిపి, మరల వాటిని తొలగించడం లాంటి కార్యక్రమాలు చేపట్ట వద్దన్నారు. జూన్ 15 నుండి 19వ తేదీ వరకు జరుగు బ్రహ్మోత్సవాలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు సౌకర్యాలు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. నాయకులు, భక్తులు, దాతల సహకారంతో, మునుపెన్నడూ లేని విధంగా అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు జరుపుతామన్నారు. అవసరమైనప్పుడు ఆలయ సన్నిధికి చేరుకొని దగ్గరుండి ఏర్పాట్లు చేసేందుకు కూడా నేను సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చేయడమే అజెండాగా సమీక్ష నిర్వహించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం గోడ పోస్టర్లను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డిఓ వంశీకృష్ణ ఆలయ చైర్మన్ కరుణాకర్ నాయుడు టిడిపి నాయకులు, గ్రామ పెద్దలు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రోటరీ స్వర్గధామంలో దహనశాలల శంకుస్థాపనకు ఆహ్వానం


ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ని ఆహ్వానించిన రోటరీ క్లబ్ ప్రతినిధులు



**కావలి పెన్ పవర్- మే 30**

కావలి పట్టణంలోని ఉత్తర శివార్ల లో గల రోటరీ స్వర్గధామంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న నాలుగు దహన శాలల శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేయవలసినదిగా ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ని రోటరీ క్లబ్ సభ్యులు శుక్రవారం ఆహ్వానించారు. రోటరీ స్వర్గధామం లో అంకినపల్లి రమేష్ రెడ్డి సహకారంతో సుమారు రూ.40 లక్షలతో ఈ దహన శాలలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే కి రోటరీ క్లబ్ ప్రతినిధులు తెలిపారు. మే 31వ తేదీ ఉదయం 7.30 గంటలకు జరిగే శంకుస్థాపన కార్యక్రమానికి తప్పక విచ్చేయవలసినదిగా వారు ఎమ్మెల్యే ను కోరారు..

# కోరిడ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు










**కావలి పెన్ పవర్ మే 30**

కావలి పట్టణంలో స్థానిక బాపూజీ నగర్ మున్సిపల్ ఐడిసిఎస్ ప్లాంట్ గత కొన్ని సంవత్సరాలుగా స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపకులు ఆర్. జైపాల్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే కావలి గ్రామీణ ప్రాంతాల్లో కు గ్రామాలలో ఉన్న నిరుపేద ప్రజలను చైతన్య పరుస్తూ వారిని విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు ఉచితవిద్య, వైద్యము, ఆర్థిక సహాయము ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ,, దిన, దినము వారి సేవను విస్తరింప చేసుకుంటున్నా విషయం అందరికీ తెలిసిందే,ఆక్రంలో నే శుక్రవారం పేద గర్భిణీ బాలింతలకు ఉచిత ప్రసూతి వైద్య నిపుణుల చేత వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించి, వారికి తగిన మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొరిడ్ సంస్థ సూపర్వైజర్ దంతం సునీల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రేషన్ షాపులను తనిఖీ చేసిన తాహసిల్దార్



**కావలి రూరల్- పెన్ పవర్ - మే 30**

కావలి రూరల్ మండలంలోని బట్లదిన్నె ,అన్నగారి పాలెం, రేషన్ షాపులను తాహసిల్దార్ పి. శ్రావణ్ కుమార్ శుక్రవారం తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ జూన్ 1 నుంచి రేషన్ షాపుల వద్ద లబ్ధిదారులకు రేషన్ సరుకులు ఇవ్వాలన్నారు. రేషన్ దుకాణం వద్దకు రాలేని వృద్ధులు, వికలాంగులకు, వారి ఇంటి వద్దకు డీలర్లు వెళ్లి రేషన్ పంపిణీ చేస్తారని తెలిపారు. కార్డుదారులు వచ్చిన తర్వాత వెంట వెంటనే రేషన్ ఇచ్చే విధంగా లేటు లేకుండా చూడాలని తెలిపారు. రేషన్ షాపులలో అవకతవకులకు పాల్పడిన వారిపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. కావలి మండలంలోని పలు రేషన్ షాపులను సివిల్ సప్లై డిప్యూటీ తాహసిల్దార్ విజయమ్మ , డిప్యూటీ ఎమ్మార్వో రాజు, ఆర్ ఐ, పరిశీలిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ వెంట వీఆర్ ఓ లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# వరి ధాన్యం మద్దతు ధర పెంపు పై, కేంద్ర ప్రభుత్వం పునః పరిశీలన చేయాలి

## తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి...



**పెన్ పవర్ నెల్లూరు ప్రతినిధి - మే 30**

రైతాంగానికి ఎన్నో విధాలుగా ఆదుకుంటున్న కేంద్ర ప్రభుత్వం ధాన్యం మద్దతు ధరపై పునః పరిశీలన చేసి, ధాన్యం మద్దతు ధర పెంచి రైతులను ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి తెలిపారు. శుక్రవారం కోవూరు లోని తన కార్యాలయం లో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బుధవారం నాడు 2025-26 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి 14 పంటలకు కనీస మద్దతు ధరను ప్రకటించింది అని పప్పు ధాన్యాలు మరియు ఇతర పంటలకు సంబంధించి ప్రకటించిన మద్దతు ధర ను 5 శాతం నుండి 10 శాతం వరకూ పెంచారు. కానీ రాష్ట్రంలో అత్యధికంగా పండించే వరి ధాన్యం కు మద్దతు ధరను కేవలం 3 శాతం మాత్రమే పెంచారు అని గత ఏడాది క్వింటాలుకు రూ.117 పెంచిన కేంద్ర ప్రభుత్వం, ఈ ఏడాది కేవలం రూ.69 మాత్రమే పెంచింది అన్నారు. గత ఏడాది వరి సాగు ఖర్చు ఎకరానికి 30 వేలు ఖర్చు అయితే,ఈ ఏడాది విత్తనాలు, ఎరువులు,పురుగు మందుల, కూలీల ఖర్చులు పెరిగి దాదాపు 40 వేలు వరకూ ఖర్చు అవుతుంది అని అయితే వరి ధాన్యం కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర పెరిగిన పెట్టుబడులు ఖర్చులకు అనుగుణంగా లేదు అన్నారు. కొన్ని అధ్యయనాల ప్రకారం ఒక క్వింటాలు వరి ధాన్యం ఉత్పత్తి కి జాతీయ సగటు వ్యయం రూ.3135 కాగా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధర రూ.2369 మాత్రమే రైతులు ఆరుగాలం శ్రమించి పంటలు పండించి నప్పటికీ,పకృతి వైపరీత్యాలు, అకాల వర్షాలు లాంటి వాటి వలన పండించిన పంట చేతికి వచ్చే వరకూ గ్యారెంటీ లేదు.రైతు బ్రతుకు గాలిలో దీపం లాంటిది అన్నారు. దేశంలో రైతాంగానికి ఉపయోగపడే అనేక కార్యక్రమాలు చేపట్టిన కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర విషయంలోనూ ఉదారంగా వ్యవహరించి రైతాంగాన్ని ఆదుకోవాలి అని కేంద్ర ప్రభుత్వం వాస్తవిక పరిస్థితులను,స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను పరిగణనలోకి తీసుకొని, వరి ధాన్యం కు ప్రకటించిన కనీస మద్దతు ధర పై పునఃపరిశీలన చేసి కనీస మద్దతు ధరను క్వింటాలుకు మరో రూ.300 అన్నా పెంచి ధాన్యం పండించే రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.



# వి ఎస్ యూ పరిశోదన విద్యార్థి దందోలు దిలిఫ్ కుమార్‌కు డాక్టరేట్...

**వెంకటాచలం, (పెన్ పవర్) మే 30**

విక్రమ సింహపురి యూనివర్సిటీ, కళాశాల కావలి లోని కామర్స్ విభాగానికి చెందిన పరిశోధన విద్యార్థి దందోలు దిలిఫ్ కుమార్‌కు డాక్టరేట్ ప్రదానం చేయబడింది. ఈయన స్వస్థలం రాపూరు, నెల్లూరు జిల్లా. నెల్లూరు జిల్లాలో సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల పనితీరు మూల్యాంకనం అనే అంశంపై ఈయన విజయవంతంగా పరిశోధన నిర్వహించారు. ఈ పరిశోధనకు కామర్స్ విభాగానికి చెందిన ఆచార్య పి. వెంకట్రావు (రిటైర్డ్) మార్గదర్శకత్వం వహించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు, వర్సిటీ కావలి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సీహెచ్. శ్రీనివాసరావు,వర్సిటీ నెల్లూరు కళాశాల ఆచార్య సీహెచ్. విజయ, వర్సిటీ పరీక్షల నిర్వాహణాధికారి డాక్టర్ మధుమతి, కామర్స్ విభాగాధిపతి ఆచార్య సీహెచ్. శ్రీనివాసరావు దిలిఫ్ కుమార్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

